అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

గురువారం 07, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :232 | పేజీలు :05

మేడపై గంజాయి సాగు..

- పూల కుండీల్లో రహస్యంగా పెంపకం
- పోలీసుల తనిఖీలు .. నిందితుడి అరెస్ట్

02

నిర్లక్ష్యం తగదు

- పకడ్బందీగా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి
- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలి
- ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకు స్థలం సేకరించాలి
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

05

పనికో రేటు!

భూపాలపల్లి మున్సిపాలిటీలో ఒకే ఒక్కడు

- ఇంటి నిర్మాణం పర్మిషన్, నెంబర్ కేటాయింపునకు ఓపెన్ గా ఫిక్స్ డ్ అమౌంట్ వసూలు
- ముడుపులు ముట్టకపోతే ఫైల్ ముందుకు కదలడం లేదనే ఆరోపణలు
- అన్నీ తానై వ్యవహరిస్తున్న ఉద్యోగిని సంప్రదిస్తేనే పనులు
- సొంతూరులోని తన స్నేహితుడి మొబైల్ కు ఫోన్ పే ద్వారా అతని కలెక్షన్
- ముడుపులు ముట్టిన తర్వాతే ప్లాట్లు, ఇండ్ల యజమానుల ఫైల్స్ క్లియర్
- కరెక్షన్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు సైతం విస్మయం

భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొందరు అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో పనికో రేట్ ఫిక్స్ చేసి ప్రజల నుంచి ఓపెన్ గా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్, నిర్మాణం పూర్తయిన ఇంటికి నెంబర్ కేటాయింపు, నల్లా కనెక్షన్ కు ఇలా ప్రతి పనికి ఈ కార్యాలయంలో కలెక్షన్ విధానం పకడ్బందీగా కొనసాగుతున్నట్లు తెలిసింది. ప్లాట్లు, ఇండ్ల యజమానులు ముడుపులు సమర్పించుకోకపోతే ఇక్కడ ఫైలు ముందుకు వెళ్లదనే భావన స్థానికుల్లో నెలకొంది. ముఖ్యంగా తన రూటే సెప'రేట్' అనే రీతిలో అన్నీ తానై వ్యవహరిస్తున్న ఈ ఆఫీస్ లోని ఉద్యోగిని సంప్రదిస్తేనే పని జరుగుతుందని, లేకపోతే కావడం లేదని ఇక్కడ జనం ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి ఈ కార్యాలయం చుట్టూ గిరికీలు కొట్టలేక చివరకు ఫిక్స్ డ్ అమౌంట్ ముట్టజెప్పి ఇక్కడ పనులు చేసుకుంటున్నామని వాపోతున్నారు. తాజాగా భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరి అవినీతి, అక్రమాల వ్యవహారం ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి సైతం వచ్చినట్లు సమాచారం.

–అక్షరదర్బార్, నిఘావిభాగం

4

తొలగిన అడ్డంకులు

- మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు లైన్ క్లియర్..
- గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సురేఖ భేటీ
- 253 ఎకరాల భూసేకరణకు అంగీకారం తెలిపిన రైతులు
- 233 మంది రైతులు, ప్లాట్ల యజమానులతో చర్చలు సఫలం

02

రైతులతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

కంకర పోశారు తారు మరిచారు!

- దుమ్మురేగుతున్న రోడ్డు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు...
- రెండు నెలలు దాటిన పట్టించుకోని అధికారులు..

04

పరకాల–హనుమకొండ ప్రధాన రహదారి భారీ వాహనాలు వెళ్లడంతో దెబ్బతిని ప్రమాదాల గురవుతున్నాయని ప్రజలు మొరపెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే స్పందించి సంబంధిత నేషనల్ హైవే వారికి సమాచారం ఇస్తే కంకర పోసి మరచిపోయారు. పరకాల–హనుమకొండ ప్రధాన దారిలో సాయిబాబా టెంపుల్ దగ్గర మూడు నెలల క్రితం కంకర పోసి రోడ్డు వేయడం మర్చిపోయిన నేషనల్ హైవే అధికారులు నిత్యం రద్దీగా ఉండే ఆ దారిలో కనీసం నీరు కూడా చల్లకపోవడంతో దుమ్ము లేచి ఆ రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. - అక్షర దర్బార్, పరకాల

మాది రైతు ప్రభుత్వం

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కాటారంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

05

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

శాయంపేట పోలీస్ స్టేషన్ తనిఖీ

04

గురువారం
07.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people

ఇదేం కక్కుర్తి !

ఏసీబీకి వలలో మహబూబ్‌నగర్ డీఈవో

ఉపాధ్యాయుడి నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన రవీందర్

అక్షరదర్బార్, మహబూబ్‌నగర్ : ఏసీబీ వలకు డీఈవో చిక్కాడు. ఓ ఉపాధ్యాయుడి నుంచి లంచం తీసుకుంటూ మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ గురువారం అవినీతి నిరోధక శాఖకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. ఉపాధ్యాయుడికి దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈఓకు విజ్ఞప్తి చేశాడు. డీఈవో రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు ఉపాధ్యాయుడు ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్‌ను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు గురువారం ఉదయం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డీఈవో ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఇస్తుండగా డీఎస్పీ కృష్ణ గౌడ్ బృందం డీఈవోను అదుపులోకి తీసుకుంది. అనంతరం రూ.50 వేలు స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

అక్షర దర్బార్ మల్హార్ : రైతుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర, ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మల్హార్ మండలం, కొండంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ ఆఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టవద్దని పేర్కొన్నారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కొనుగోలు ప్రక్రియ సజావుగా, సక్రమంగా చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. విక్రయాల్లో తీసుకోవాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు. రైతులు విక్రయాలకు వచ్చేతప్పుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంక్ పాసు బుక్ జిరాక్స్ కాపీలను వెంట తెచ్చు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

తొలగిన అడ్డంకులు

- మామునూర్ ఎయిర్‌పోర్ట్‌కు లైన్ క్లియర్..
- గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సురేఖ భేటీ
- 253 ఎకరాల భూసేకరణకు అంగీకారం తెలిపిన రైతులు
- 233 మంది రైతులు, ప్లాట్ల యజమానులతో చర్చలు సఫలం

అక్షరదర్బార్, హన్మకొండ: ఓరుగల్లు వాసుల గగనయానం కల త్వరలో నెరవేరబోతున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ గా మామునూరును తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రయాణికుల సర్వీసులతోపాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజ్, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం కొండా సురేఖ స్థల పరిశీలన చేశారు. ఈసందర్భంగా గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావలసిన 253 ఎకరాల భూసేకరణపై మాట్లాడారు. భూమి కోల్పోతున్న 233 మంది రైతులు, ప్లాట్ల యజమానులతో చర్చించి వారి అభిప్రాయాల మేరకు ఇతర భూమి కేటాయించి, వారు కోరిన విధంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. వరంగల్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విమానాశ్రయాన్ని అందుబాటులోకి తెస్తామని స్పష్టంచేశారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప తోపాటు, భద్రకాళి 1000 స్తంభాల ఆలయం, వరంగల్ కోట కాకతీయ కట్టడాలు, మెగా టెక్స్టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని, జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు.

మేడపై గంజాయి సాగు..

* పూల కుండీల్లో రహస్యంగా పెంపకం
* పోలీసుల తనిఖీలు .. నిందితుడి అరెస్ట్

అక్షరదర్బార్, వరంగల్ : మేడపై గంజాయి మొక్కలను పెంచుతూ పోలీసులకు చిక్కి కటాకటాలు పాలయ్యాడు ఓ వ్యక్తి. వివరాల్లోకి వెళితే వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన పల్లెబోయిన కుమార్ (60) తన మేడపైనే పూల కుండీల్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టాడు. వరంగల్ రైల్వే స్టేషన్ యాంటీ డ్రగ్స్ టీంకు సమాచారం రావడంతో పోలీస్ జాగిలంతో తనిఖీలు చేపట్టారు. ఇంటిపై గంజాయి మొక్కలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడి మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ టీం ఇంచార్జి ఇన్‌స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ.. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా గంజాయిలాంటి మత్తు పదార్థాలను సాగు చేస్తున్నా, విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా తక్షణమే 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

మీనాక్షి ఆగ్రో కాటన్ మిల్లును ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హార్ : రైతులకు కనీస మద్దతు ధర చెల్లించేందుకు సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మల్హార్ మండలం మార్కెట్ యార్డు, కాటారం మండలం, కాటారం గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో మీనాక్షి ఆగ్రో కాటన్ కాటన్ మిల్లును ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. మన దేశంలో చాలామంది రైతులు పత్తి పండిస్తున్నారని, తద్వారా పెద్ద ఎత్తున పత్తి సాగువుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేయడం వల్ల ధర తగ్గి రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు.

అక్షర దర్బార్ voice of the people

గురువారం
07.11.2024
www.aksharadarbar.com

బుగులోనీ జాతరను పరిశీలించిన అధికారులు

అక్షర దర్బార్,రేగొండ : మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో ఉన్న బుగులోనీ జాతరను గురువారం డిపిఓ నారాయణ రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల పరిశీలించారు.ఈనెల 14 నుండి 18 వరకు జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర పనులపై ఆరా తీశారు.జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. రహదారుల వెంబడి పిచ్చి మొక్కల తొలగింపు, జాతర ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు నీటి వసతి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ డిఈ శ్వేత, రేగొండ ఎమ్మా ర్వో శ్వేతారావు,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఓ రాంప్రసాద్ ,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ సౌజన్య, జాతర ఈవో బిల్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి మమత,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ ల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపర్లపై అటవీ శాఖ అధికారుల దౌర్జన్యం

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండలంలోని రాపల్లి కోట గ్రామానికి చెందిన కొంతమంది గొర్రెల కాపరులపై అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేసినట్లు యాదవ సంఘం నాయకులు తెలిపారు. అడవిలో గొర్రెలను మేపుకుంటూ పలివెల మండలంలోని బూరుగు గూడెం గ్రామానికి కొంతమంది గొర్రెల కాపర్లు వలస వెళ్లగా గొర్రెల రక్షణ కోసం రాత్రివేళ చుట్టూ వలలు వేసుకుని ఉన్న సమయంలో గురువారం ఉదయం కొంతమంది అటవీ శాఖ అధికారులు వచ్చి ఎవరిని అడిగి వలలు వేసుకున్నారని నానా రకాలుగా మాటలు మాట్లాడుతూ దౌర్జన్యంగా తమ జాలీలను పీకేసి చిందరవందర చేశారని ఆరోపించారు. తాము అడవిని ఆక్రమించుకోవడంలేదని కేవలం గొర్రెల కు మేత కోసం తిరుగుతున్నామని చెప్పిన వినకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మరోసారి ఇలాంటివి పునరావృత్తం అయితే ధర్నాలు చేపడతామని యాదవ సంఘం నాయకులు హెచ్చరించారు.

నూతన వధూ వరులకు ఎమ్మెల్యే రేవూరి ఆశీర్వాదం

నర్సంపేట అక్షర దర్బార్ : నూతన వధూవరులను పరకాల ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం ఆశీర్వదించారు. దుగ్గొండి మండలం తిమ్మ ంపేట గ్రామానికి చెందిన తడుక రజిత శ్రీనివాస్ దంపతుల కుమార్తె ప్రవళిక –అవినాష్ గౌడ్ ల వివాహం సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముందు ఇళ్ల గుర్తింపు తర్వాతే..

సమగ్ర సర్వే

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్ మల్హర్ : ముందు ఇళ్ల గుర్తింపు తరువాతే సర్వే ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేస్తారని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో చేస్తున్న సర్వే సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధవారం ప్రారంభ మైందని, ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరిస్తారని ప్రజలు సహక రించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తునట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లకు సర్వే చేయాల్సిన ఇళ్లను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం తరగతులు బోధించి మధ్యాహ్నం తర్వాత సర్వేలో పాల్గొననున్నారన్నారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీల పరిధిలోని ఇండ్లను ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామ

పంచాయతీ పరిధిలో 150 ఎన్యూమరేషన్ బ్లాకులు ఉన్నాయని, బుధవారం వరకు 68 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన ఇండ్లు సర్వే నేటితో పూర్తి అవుతుందని తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతిల్లో గణన ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముందుగా కుటుంబాలు, గృహాల సంఖ్య వంటి వివరాల సేకరణకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 933 ఎన్యూమ రేషన్ బ్లాక్ (ఈబీ)లను గుర్తించామని తెలిపారు. సర్వే తదుపరి డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన కంప్యూటర్లు అందు బాటులో ఉంచుకోవడంతో పాటు డేటా ఎంట్రీ ఆపరేటర్లును సిద్ధం చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన కంప్యూటర్లు ప్రభుత్వ కార్యాలయాలు నుండి తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యామ్ సుందర్, సూపర్ వైజర్ కమల, ఎన్యూమరే టర్ శాంతిలత పాల్గొన్నారు.

బుగులోనీ జాతర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, రేగొండ: రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో ప్రతి యేడు కార్తీక పౌర్ణమికి జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర ఈనెల 14వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు జరగనున్నందున జాతర పనులపై భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుధవారం జాతర నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ బుగులోని జాతర సమయం దగ్గర పడుతున్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులన్నీ పూర్తిచేయాలని కోరారు. జాతర ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి రహదారుల వెంబడి పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు తక్షణమే పనులు ప్రారంభించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. జాతరకు అధిక సంఖ్యలో బస్సులు నడపాలని, అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈనెల 11 వ తేదీ వరకు నిర్దేశించిన అన్ని పనులు పూర్తి చేయాలని ఎమ్మె ల్యే తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు తో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.సమయం తక్కువగా ఉన్నందున గురువారం నుండే పనులు ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం బుగులోనీ జాతర వాల్ పోస్టర్ ను డైరెక్టర్ల తో కలిసి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవి శాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఎస్పీ సంపత్ రావు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్,బగులోని జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, జాతర డైరెక్టర్లు, కురుమాచలం వెంకటేశ్వర్లు, సుంకు జితేందర్, కాంగ్రెస్ నాయకులు గంగుల రమణా రెడ్డి, తిరుమలగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ ల విజేందర్, పల్నాటి శ్రీను,కుక్కల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, శాయంపేట : పోలీసుల పట్ల ప్రజలకు నమ్మ కాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. గురువారం ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలు రకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మ కాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మ కానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని, పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, ఎస్. ఐ ప్రమోద్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పనికో రేటు!

భూపాలపల్లి మున్సిపాలిటీలో ఒకే ఒక్కడు

- ఇంటి నిర్మాణం పర్మిషన్, నెంబర్ కేటాయింపునకు ఓపెన్ గా ఫిక్స్ డ్ అమౌంట్ వసూలు
- ముడుపులు ముట్టకపోతే ఫైల్ ముందుకు కదలడం లేదనే ఆరోపణలు
- అన్నీ తానై వ్యవహరిస్తున్న ఉద్యోగిని సంప్రదిస్తేనే పనులు
- సొంతూరులోని తన స్నేహితుడి మొబైల్ కు ఫోన్ పే ద్వారా అతని కలెక్షన్
- ముడుపులు ముట్టిన తర్వాతే ప్లాట్లు, ఇండ్ల యజమానుల ఫైల్స్ క్లియర్
- కరెక్షన్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు సైతం విస్మయం

అక్షరదర్బార్, నిఘావిభాగం : భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కొందరు అందిన కాడికి దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో పనికో రేట్ ఫిక్స్ చేసి ప్రజల నుంచి ఓపెన్ గా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్, నిర్మాణం పూర్తయిన ఇంటికి నెంబర్ కేటాయింపు, నల్లా కనెక్షన్ కు ఇలా ప్రతి పనికి ఈ కార్యాలయంలో కలెక్షన్ విధానం పకడ్బందీగా కొనసాగుతున్నట్లు తెలిసింది. ప్లాట్లు, ఇండ్ల యజమానులు ముడుపులు సమర్పించుకోకపోతే ఇక్కడ ఫైలు ముందుకు వెళ్లదనే భావన స్థానికుల్లో నెలకొంది. ముఖ్యంగా తన రూటే సెపరేట్ అనే రీతిలో అన్నీ తానై వ్యవహరిస్తున్న ఈ ఆఫీస్ లోని ఉద్యోగిని సంప్రదిస్తేనే పని జరుగుతుందని, లేకపోతే కావడం లేదని ఇక్కడ జనం ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి ఈ కార్యాలయం చుట్టూ గిరికీలు కొట్టలేక చివరకు ఫిక్స్ డ్ అమౌంట్ ముట్టజెప్పి ఇక్కడ పనులు చేసుకుంటున్నామని వాపోతున్నారు. తాజాగా భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరి అవినీతి, అక్రమాల వ్యవహారం ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి సైతం వచ్చినట్లు సమాచారం.

ఆన్ లైన్ ద్వారా...

తమకు ఉన్న స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలన్నా పర్మిషన్ కోసం, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంటి నెంబర్ కావాలన్నా ప్లాట్లు, ఇండ్ల యజమానులు ఆన్ లైన్ ద్వారా మున్సిపాలిటీకి దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అయితే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తమ స్థలంలో ఇల్లు, షాపింగ్ కాంప్లెక్స్ గాని నిర్మాణం చేపట్టే ప్లాట్ల యజమానులు ముందుగా ఇక్కడి మున్సిపాలిటీ కార్యాలయంలో అందరి జీవితాల్లో ఉదయించేలా 'ఒకే ఒక్కడు'గా వ్యవహరిస్తున్న ఉద్యోగిని సంప్రదిస్తున్నారు. ఆ తర్వాతే ఇంటి నిర్మాణం కోసం అనుమతికి దరఖాస్తు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అనంతరం ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ఇంటి నెంబరు కేటాయింపు, ఇంటి పన్ను నిర్ధారణ జరగాల్సి ఉంటుంది. ఇందుకోసం కూడా ముందుగా 'ఒకే ఒక్కడి'ని సంప్రదించి తర్వాత ఆన్లైన్ ద్వారా ఇండ్ల యజమానులు దరఖాస్తు చేసుకుంటున్నట్లు సమాచారం. అయితే ఆన్ లైన్ తనకు అందే దరఖాస్తులను పరిశీలించాక ఇంటి నెంబర్ కేటాయింపు కోసం 'ఒకే ఒక్కడు' దరఖాస్తుదారుడి ఇంటిని సందర్శించి నిర్మాణం జరిగిన ఇంటిని కొలతలు వేసి ఇంటి పన్ను నిర్ధారణకు ప్రతిపాదనలను కమిషనర్ కు పంపాల్సి ఉంటుంది. తర్వాత ఇంటి పన్ను నిర్ధారణతో పాటు ఇంటి నెంబర్ కేటాయింపు జరుగుతుంది. అయితే ఇంటి కొలతల విషయంలో ఒకే ఒక్కడి నిర్ణయం కీలకం కావడంవల్ల అతడి హవా కొనసాగుతుంది. 'ఒకే ఒక్కడు' డిమాండ్ మేరకు యజమానులు ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తుంది. లేదంటే ఇండ్ల యజమానులకు మున్సిపాలిటీ పన్ను వాసిపోతుంది.

ఫోన్ పే కలెక్షన్

జిల్లా కేంద్రం కావడం వల్ల భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొన్నేళ్ల నుంచి శరవేగంగా ఇండ్ల నిర్మాణం జరుగుతుంది. దీన్ని ఇక్కడి మున్సిపాలిటీ కార్యాలయంలోని 'ఒకే ఒక్కడు' క్యాష్ చేసుకున్నట్లు తెలిసింది. భారీ భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్ వంటి ఇండ్లకు కొలతలు వేసి మున్సిపాలిటీ కార్యాలయం నుంచి ఇంటి నెంబరు కేటాయించడంలో ఈయన ఒక్కో ఇంటి నెంబర్ కేటాయింపునకు రూ.50 వేల నుంచి రూ.70 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇతర ఇండ్లకు రూ.10వేల నుంచి రూ.50 వేల వరకు కలెక్షన్ చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఏసీబీకి చిక్కకుండా ఉంటుందని నేరుగా తాను డబ్బు తీసుకోకుండా తన సొంతూరైన వరంగల్ జిల్లాకు చెందిన ఓ పట్టణంలో ఫర్టిలైజర్ బిజినెస్ చేస్తున్న స్నేహితుడి ద్వారా తన వసూళ్ల పర్వం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. తన స్నేహితుడి మొబైల్ కు ఫోన్ పే ద్వారా లేదా ఆ స్నేహితుడి బ్యాంక్ అకౌంట్ లో గాని తనకు రావాల్సిన ముడుపుల డబ్బు జమ అయిన తర్వాతే 'ఒకే ఒక్కడు' ఇక్కడ ఇండ్ల యజమానుల పనులను చేస్తున్నట్లు సమాచారం. ఈయన వసూళ్ల దందాతో ఇండ్ల కొలతలు తగ్గటం వల్ల మున్సిపాలిటీ కొంత ఆదాయాన్ని కోల్పోతుంది. అంతేకాదు రూ.3 లక్షలకుపైగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను బకాయి పడిన ఇండ్ల యజమానుల నుంచి బకాయిలను వసూలు చేయడం పక్కనపెట్టి తన స్వప్రయోజనాల కోసం రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు తీసుకుని బకాయిదారులకు గడువు ఇస్తున్నట్లు సమాచారం. తద్వారా మున్సిపాలిటీకి పన్నుల రూపంలో వసూలు కావాల్సిన ఆదాయానికి గండిపడుతున్నట్లు తెలిసింది.

కంకర పోశారు తారు మరిచారు!

- దుమ్ము రేగుతున్న రోడ్డు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు...
- రెండు నెలలు దాటిన పట్టించుకోని అధికారులు..

అక్షర దర్బార్, పరకాల: పరకాల– హనుమకొండ ప్రధాన రహదారి భారీ వాహనాలు వెళ్లడంతో దెబ్బతిని ప్రమాదాల గురవుతున్నాయని ప్రజలు మొరపెట్టుకుంటే స్థానిక ఎమ్మెల్యే స్పందించి సంబంధిత నేషనల్ హైవే వారికి సమాచారం ఇస్తే కంకర పోసి మరచిపోయారు. పరకాల–హనుమకొండ ప్రధాన దారిలో సాయిబాబా టెంపుల్ దగ్గర మూడు నెలల క్రితం కంకర పోసి రోడ్డు వేయడం మర్చిపోయిన నేషనల్ హైవే అధికారులు నిత్యం రద్దీగా ఉండే ఆ దారిలో కనీసం నీరు కూడా చల్లకపోవడంతో దుమ్ము లేచి ఆ రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు నాణ్యతను పరిశీలించేందుకు గుంతను తీసి దానిని కూడా పూడ్చివేయకపోవడంతో అందులో ద్విచక్ర వాహన దారులు పడి ప్రమాదం జరుగుతున్న సంఘటన లేకపోలేదు. ఇంత జరుగుతున్న అధికారులు స్థానిక ఎమ్మెల్యేను పట్టించుకోవడం లేదని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదేమైనా అధికారులు పట్టించుకోని తారు వెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

వసతులు కరువు

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఇబ్బందులు

వేసేందుకు పనికొస్తున్నాయి. అందులో భాగంగా శాయంపేట మండలం వసంతపూర్ గ్రామంలో ధాన్యం ఆరబోసిన దృశ్యాలివి.

అక్షర దర్బార్, శాయంపేట : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది ఇందులో భాగంగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి క్రీడా ప్రాంగణం బోర్డులు వేశారు. కొన్నిచోట్ల ఆడేందుకు వీలు లేని స్థలాల వద్ద బోర్డులు వేసి మామ అనిపించారు. అలాంటి కొన్ని ప్రాంగణాలు ప్రస్తుతం రైతులు ధాన్యం ఆరబోయడానికి తూకం వేసేందుకు పనికొస్తున్నాయి. రైతులు ధాన్యం పండించడం ఒక ఎత్తైతే వాటిని ఆరబెట్టి విక్రయించడం మరో ఎత్తు అవుతుంది. నిజానికి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులే ధాన్యం ఆరబెట్టుకునేందుకు వసతులు కల్పించాలి. అందులో భాగంగా కొనుగోలు కేంద్రాల వద్ద ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయాలి కానీ ఎక్కడ జాడా లేవు దీంతో ధాన్యం ఆరబెట్టుకునేందుకు స్థలాలు లేక రైతులు క్రీడా ప్రాంగణా స్థలాలను వినియోగించుకోవలసి వస్తుందని చెబుతున్నారు.

మాది రైతు ప్రభుత్వం

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

కాటారంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభం

అక్షర దర్బార్, కాటారం : రైతన్న అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతామని, కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ రైతు ప్రభుత్వమని తెలంగాణ ఐటీ మినిష్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కాటారంలోని మీనాక్షి రైస్ మిల్లు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంతోపాటు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి సన్మా న కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇంపోర్ట్ చేయడం వల్ల ధర తగ్గి రైతులకు ఇబ్బంది జరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. రైతులు మద్దతు ధర కల్పించాలని పెద్ద ఎత్తున దరఖాస్తులు ఇస్తున్నారని తెలిపారు. 7521 రూపాయలు క్వింటాలకు తీసుకునే తరుణంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, నాయకులు మంత్రి విజయ రాజు, చీమల రాజు, కొట్టె ప్రభాకర్, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

తెలంగాణలోని సబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యమని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాటారంలోని బీఎల్ఎం గార్డెన్ నందు రెడ్డి గాండ్ల

సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్‌రెడ్డి సన్మా న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాన్న శ్రీపాద రావు హయాం నుండి నా వరకు ఐత ప్రకాష్ రెడ్డి మాకు వెన్నంటే ఉన్నాడని గుర్తుచేశారు. మంథని జూనియర్ కళాశాలలో చదువుకున్నప్పటి నుండే ఐత ప్రకాష్‌రెడ్డి శ్రీపాదరావు అనుచరుడిగా కొనసాగాడని కాలక్రమేణా అంచెలంచెలుగా ఎదిగాడని శ్రీధర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి గాండ్ల సంఘ నాయకులు కామిడి వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సమ్మి రెడ్డి, జక్కిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించండి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత

అక్షర దర్బార్, కాటారం : రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే అతిథి అధ్యాపకుల సమస్యలను పరిష్కించాలని మహదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్లు ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబును కోరారు. గురువారం మండలకేంద్రంలోని ఎల్బీ గార్డెన్ లో శ్రీధర్ బాబుని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. టీజీపీఎస్సీ ద్వారా నియమించబడే జూనియర్ లెక్చరర్ల పోస్టులతో సంబంధం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను కొనసాగించాలని కోరారు. మేనిఫెస్టేలో చెప్పిన విధంగా గౌరవ వేతనాన్ని పెంచుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన మంత్రి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామిచ్చారు. కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్లు సమ్మ య్య, కర్ణాకర్,శైలజ, నాగలక్ష్మీ పోచయ్య, పిన్నయ్య పాల్గొన్నారు.

నిర్లక్ష్యం తగదు

- పకడ్బందీగా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలి
- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలి
- ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకు స్థలం సేకరించాలి
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో పర్యటన
- జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష
- అభివృద్ధి పనులు ప్రారంభం..

అక్షరదర్బార్, తొర్రూరు: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో మంత్రి గురువారం విస్తృతంగా పర్యటించారు. జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని ఆదేశించారు. పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాళ్లలో ఏదైనా మరమ్మ తులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. మహబూబాబాద్, జనగామ జిల్లాల పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరు కు స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

భూ ఆక్రమణలను గుర్తించి సంబంధిత వ్యక్తులకు నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రెండు పడకల గదుల నిర్మా ణంలో ఎన్ని సిద్ధంగా ఉన్నాయో గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, మిగతా అవసరమైన రెండు పడకల గదులకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు కడియం కావ్య, బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మె ల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి ఎమ్మె ల్యే యశస్విని రెడ్డి, మహబూబాబాద్, జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ భాషా షేక్, సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పూడికతీతకు శ్రీకారం

- రేపటి నుంచి భద్రకాళి చెరువు నుంచి నీరు విడుదల
- పది రోజుల్లో పూర్తిస్థాయిలో తరలింపు..
- కాపువాడలోని మత్తడితోపాటు నీటి కాలువను పరిశీలించిన హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య
- అధికారులకు దిశానిర్దేశం

అక్షరదర్బార్, హనుమకొండ: భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో భాగంగా గురువారం కాపువాడ సమీపంలో ఉన్న మత్తడితోపాటు నీటి కాలువ, రెడ్డి పురం జంక్షన్ ప్రాంతంలో గతంలో సాగునీటిపారుదల శాఖ మట్టి తీసిన ప్రాంతాన్ని, హసన్‌పర్తి మండలం నాగారం గ్రామంలోని పెద్ద చెరువును కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నీరు విడుదలకు సంబంధించిన పలు అంశాలపై సాగునీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ... నగరంలోని భద్రకాళి చెరువు పూడికతో నిండిపోయిందని, దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందన్నారు. భద్రకాళి చెరువులో పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని మత్తడి ద్వారా ప్రతి రోజు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు, పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహం సాఫీగా ఉండేటట్టు సాగునీటిపారుదల శాఖ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపడతారన్నారు. కల్వర్టుల వద్ద, కాల్వలలో చెత్త చెదారం, ఇతర ఎలాంటి అడ్డంకులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీటిని పెద్ద మొత్తంలో కాకుండా తక్కువ పరిమాణంలో శుక్రవారం నుండి విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. 10–15 రోజుల్లో నీటిని పూర్తిస్థాయిలో తీసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువులో పూడిక తీయడం వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని, చెరువు నీరు బాగుండనుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. చెరువు పూడికతీత అనంతరం రానున్న రోజుల్లో బొంది వాగు ప్రాంతం నుండి మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.